క్లుప్తంగా

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ కిరణ్‌కుమార్

జామి: మండలంలోని జామి, కుమరాం, భీమసింగి తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో ఏఓ కిరణ్‌కుమార్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, ఎరువులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు మొలకశాతం పరీక్షించిన తర్వాతే రైతులకు విక్రయించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని దుకాణాల యజమానులను హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

విత్తనశుద్ధితో అధిక ప్రయోజనాలు



రైతులతో విత్తన శుద్ధి చేయిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

జామి: విత్తనశుద్ధితో అధిక ప్రయోజనాలు ఉన్నాయని, ఏపంట సాగుచేసినా విత్తనశుద్ధి చేసిన తర్వాతే విత్తనాలు చల్లడం, నాటడం చేయాలని వ్యవసా య సిబ్బంది సూచించారు. మండలంలోని కుమరాం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు విత్తన శుద్ధిపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరినారు పోసే ముందు విత్తనాలను సూడోమోనస్ జీవన ఎరువుతో శుద్ధి చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల పంటకు అగ్గి తెగులు, పొడ తెగులు, మానిపండు తెగులు సోకవని చెప్పారు. 30 కిలోల విత్తనాలకు 250 గ్రాముల సూడోమోనస్ పౌడర్ సరిపోతుందని తెలిపారు.

విద్యుత్ భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న డీఈఏ ప్రదీప్‌కుమార్

కొత్తవలస: విద్యుత్ ఆదాతో పాటు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యుత్‌శాఖ డీఈఏ ప్రదీప్‌కుమార్ అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శారద మెటల్స్,ఎల్లోయిస్ లిమిటెడ్ కర్మాగారం ఆధ్వర్యంలో కంటకాపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు సోమవారం అవగాహన కల్పించారు. గృహాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు డీఈఏ వివరించారు. కర్మాగార ప్రతినిధులు సన్యాసిరావు, శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4న విద్యాసంస్థల బంద్



బంద్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

శృంగవరపుకోట: ఈనెల 4వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు కోరారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.రమేష్ సోమవారం మాట్లాడుతూ ఎన్టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ద్వారా నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల పేపర్ల లీకేజీలను నిరసిస్తూ విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిందని చెప్పారు. పేపర్ల లీకేజులు వల్ల లక్షాలాది మంది విద్యార్థులు అన్యాయానికి గురువతున్నారన్నారు. నీట్‌స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

జాతీయ వైద్యుల దినోత్సవం



ఎస్.కోట ఆస్పత్రిలో వైద్యులకు స్వీట్లు పంచుతున్న విద్యార్థులు

శృంగవరపుకోట:జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎస్.కోట సామాజిక ఆస్పత్రి ఇన్‌చార్జి ఉషారాణిని సోమవారం సన్మానించారు.అనంతరం ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసి, గ్రీటింగ్ కార్డులు అందజేశారు. జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

డయేరియా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

డయేరియా(అతిసారం) నిర్మూలనకు వైద్యారోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు తెలిపారు. స్టాఫ్ డయేరియా కార్యక్రమంలో భాగంగా పలుగ్రామాల్లో ప్రజలకు డయేరియా వ్యాధిపై వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం అవగాహన కల్పించారు.వ్యాధి బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.ఈసందర్భంగా వైద్యా ధికారులు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు డయేరియా వ్యాధి సోకితే ప్రాణాంత కంగా మారుతుందని అన్నారు. అందుకే డయేరియా రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రతీ ఇంటికి వెళ్లి డయేరియా ప్రబలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, పదిహేను రోజులకు సరిపడా మందులు సరఫరా చేయాలని సూచించారు. జాగ్రత్తలు పాటించడం ద్వారానే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గోరు వెచ్చని నీటిని సేవించాలని, వేడి ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

– గుర్ల/వేపాడ/బొండపల్లి/గంట్యాడ/చీపురుపల్లి/ కొత్తవలస



చీపురుపల్లి: చీపురుపల్లిలో చిన్న పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శిరీష,తదితరులు



కొత్తవలస: వియ్యంపేటలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోపమ్మ, వైద్యాధికారి గోపాలకృష్ణ, తదితరులు



బొండపల్లి: కనిమెరకలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చలం నాయుడు,వైద్య సిబ్బంది



గుర్ల: గుర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



బొండపల్లి: బొండపల్లి పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సత్యనారాయణ



గంట్యాడ: పెదవేమలిలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ భవాని, సర్పంచ్ పాపు నాయుడు



వేపాడ: వేపాడ ఎంపీడీఓ కార్యాలయంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, జెడ్పీటీసీ అప్పారావు



బొండపల్లి:అంబటివలసలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు

కొత్తచట్టాలపై నిరసన



కొత్తవలస కోర్టులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



కొత్తవలస మూడురోడ్ల జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు, సీఐటీయూ నాయకులు

కొత్తవలస:

కేంద్ర ప్రభుత్వం తాజాగా అమల్లోకి తెచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని న్యాయవాదులు ఆరోపించారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు దేవి ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థలకు కేంద్ర ప్రభుత్వం వంత పాడుతోందని దుయ్యబట్టారు.దేశంలో బీజేపీ అను బంధ సంస్థలైన ఆర్ఎస్ఎస్ ప్రజాసామ్యాన్ని పూర్తిగా కాలరాస్తూ తుపాకీ,లాటీ రాజ్యాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సీఆర్‌పీ, ఐపీసీ, ఎవిడెన్స్ చట్టాల్లో మార్పులు చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థలకు అనుకూలంగా వాటిని మార్చారని ఆరోపించారు. వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మోటారు వెహికల్ చట్టాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు కొత్తవలస మూడురోడ్ల జంక్షన్‌లో సోమవారం నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకుడు గాడి అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రవాణా రంగం పూర్తిగా దెబ్బతిందన్నారు. ఈ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జాగ్రత్తలు పాటించండి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సతీష్, వైస్ ఎంపీపీ రమేష్

దత్తిరాజేరు: వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది సూచించే జాగ్రత్తలు పాటించాలని వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రజలకు సోమవారం అవగాహన కల్పించా రు. సంబంధిత వాల్‌పోస్టర్లను వైద్యాధికారి సతీష్‌తో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి వేడి ఆహారం తీసుకోవాలని సూచించారు.వైఎస్సార్‌సీపీ నాయకులు మహదేవ్ ఫణీంద్రుడు, మజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

జూలై నెలకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సోమవారం చేపట్టారు.ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, ఎన్డీయే కూటమి నాయకులు, మండల, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు.బొండపల్లి మండలంలోని గొట్లాం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పరిశీలించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పింఛన్లు అందజేయాలని, సచివాలయ సిబ్బంది, అధికారులకు సూచించా రు. కొత్తవలస, ఎల్.కోట మండల కేంద్రాల్లో, వేపాడ మండలంలోని బొద్దాం,సోంపురం, పాటూరు గ్రామాల్లో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, గరివిడి మండలంలోని బి.జె.పాలెం గ్రామంలో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. గుర్ల మండలంలోని నాగళ్లవలసలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లకుండా ఒకే చోటుకు పిలిచి పంపిణీ చేయడంతో అవ్వతాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



బొండపల్లి: గొట్లాంలో పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ అంబేడ్కర్



కొత్తవలస: కొత్తవలసలోని కుమ్మరివీధిలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



చీపురుపల్లిరూరల్(గరివిడి): బి.జె.పాలెంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు



గజపతినగరం రూరల్: తుమ్మికాపల్లిలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ త్రినాథరావు



గుర్ల: పాలవలసలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ పొట్నూరు ప్రమీల



గుర్ల: భూపాలపురంలో పింఛన్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



గంట్యాడ: రామవరంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ హైమావతి



బొండపల్లి:కనిమెరకలో పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ చలం నాయుడు



గుర్ల:నాగళ్లవలసలో ఇళ్ల దగ్గర కాకుండా ఒకే చోట పింఛన్ పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది



దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు

అమల్లోకి కొత్త చట్టాలు



నూతన చట్టాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తున్న డీఎస్పీ చక్రవర్తి



మెరకముడిదాం: బుధరాయవలస పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లోకేశ్వరరావు

- విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం – డీఎస్పీ చక్రవర్తి

చీపురుపల్లి: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై 1 నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని వాటిని ప్రజల్లోకి తీసుకెళుతూ విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని డీఎస్పీ ఏఎస్. చక్రవర్తి చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నూతన చట్టాలపై మాట్లాడారు.1861 నుంచి దేశంలో ఐపీసీ, సీఆర్‌పీసీ వంటి చట్టాలు అమల్లో ఉన్న సంగతి తెలిసిందేనన్నారు. ఆ చట్టాలను మార్చుతూ కేంద్ర ప్రభుత్వం తాజాగా కొత్త చట్టాలను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగానే ఐపీసీ, సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాల ప్రకారం పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, సాక్షులు, ముద్దాయిలకు ఉన్న సౌకర్యాలు, ఫిర్యాదుదారులపై పోలీసులు అనుసరించాల్సిన విధానాలపై చట్టాల్లో వివరించారన్నారు.ఈ చట్టాలపై ఎన్‌జీఓలు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కొత్త చట్టాలకు సంబంధించిన బుక్‌లెట్లు సిద్ధం చేశామని వాటిని ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.ఈ చట్టాల గురించి తెలుసుకోవాలనుకునే వారు ఎవరైనా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వస్తే అక్కడ కూడా అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం నూతన చట్టాల బుక్‌లెట్లను పంచిపెట్టారు. సీఐ సిహెచ్.షణ్ముకరావు, ఎస్ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు పాల్గొన్నారు.

అవగాహన తప్పనిసరి

మెరకముడిదాం: కొత్తచట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బుధరాయవలస ఎస్ఐ బి.లోకేశ్వరరావు అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధరాయ వలస గ్రామస్తులకు కొత్తచట్టాలపై సోమవారం రాత్రి అవగాహన కల్పించారు. కొత్తచట్టాల ప్రకారం విధించే శిక్షల గురించి వివరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు



వేపాడ: వేపాడ ఉన్నత పాఠశాలలో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ జగదీశ్వరరావు



గజపతినగరం: ఎస్.జి.ఆర్.పురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈఓ-2 సాయిచక్రధర్

వేపాడ: స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంఈఓ జగదీశ్వరరావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, ఇతర మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. వంట ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని చెప్పారు.ఎంఈఓ వెంట హెచ్‌ఎం ఎస్.ఎస్.వల్లీ ఉన్నారు.

ఎస్.జి.ఆర్.పురంలో..

గజపతినగరం: మండలంలోని ఎస్.జి.ఆర్.పురం ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ-2 సోమవారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల హాజరు, నోట్ పుస్తకాలు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్‌ను పరిశీలించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించా లని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీఆర్పీ రామసూరిరెడ్డి, హెచ్‌ఎం వి.బంగార్రాజు ఉన్నారు.

ఏపీజీఈఏ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న ఏపీజీఈఏ గజపతినగరం తాలూకా నూతన కార్యవర్గం

గజపతినగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) గజపతినగరం తాలూకా శాఖ నూతన కార్యవర్గా న్ని పురిటిపెంట గ్రామ సచివాలయంలో సోమవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కంది వెంకటరమణ తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా బి.సుధాకర్ పట్నాయక్ మూడోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బి.సింహాచ లం , ఎస్టీఓ కోశాధికారిగా ఎస్.ఎం.బాషా, మెడికల్, హెల్త్ విభాగం సహాధ్యక్షుడిగా కె.కృష్ణ, సబ్‌ట్రెజరీ ఆర్గనైజింగ్ కార్య దర్శిగా ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా జి.జనార్దనరావు, శివరామకృష్ణ, ఎం.సుధారాణి, జి.కృష్ణ, జాయింట్ సెక్రట రీలుగా అల్లు సత్యవతి, బి.శంకరరావుదొర, బి.టి.గాంధీ, ఎం.శ్రీదేవి, ఎస్.కృష్ణవేణిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. సంఘం జిల్లా సహాధ్యక్షుడు పువ్వల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పాణిగ్రాహి బాలాజీ, బాలభాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ కూర్మారావు

లక్కవరపుకోట: బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఈఓలు సీహెచ్.కూర్మారావు, ఎస్.శ్రీనివాసరా వు తెలిపారు.స్థానిక మోడల్ స్కూల్‌లో రాష్ట్ర విద్య, పరిశోధన మండలి,సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో వేపాడ, ఎల్.కోట, ఎస్.కోట, జామి,కొత్తవలస మండలాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు టీచ్ టూల్స్‌పై సోమవారం శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓలు మాట్లాడుతూ పిల్లల అభ్యసన స్థాయిని పెంచడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈశిక్షణ తరగతులు వారంరోజుల పాటు ఉంటాయని తెలిపారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఎస్.ప్రకాష్‌రావు, రిసోర్స్ పర్సన్‌లు జి.సాంబశివరావు, జె.శివాజీ, పి.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ



వాసవీ క్లబ్ సభ్యులు అందజేసిన నోట్ పుస్తకాలు, పెన్నులు చూపిస్తున్న విద్యార్థులు

శృంగవరపుకోట: మండలంలోని లచ్చన్నదొరపాలెం, మూలబొడ్డవర, అమ్మపాలెం గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు బొడ్డవార వాసవీ, వనితా క్లబ్ సభ్యులు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామగ్రి సోమవారం పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకూ సేవచేయటమే వాసవీ క్లబ్ లక్ష్యమని చెప్పారు. బొడ్డవర వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుకూరిర మష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు కోటి రత్నం, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగ విరమణ చేసిన వారితో డిపో మేనేజర్ రమేష్, తదితరులు

శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఆరుగురు ఉద్యోగులను డిపో మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో డిపో సిబ్బంది సోమవారం సన్మానించారు.ఉద్యోగ విరమణ చేసిన అల్లు గిరి, పి.జె.ఎం.రావు, డి.రాము, పి.ఎస్.సత్యం, కె.అప్పారావు, శ్రీరాములు అందించిన సేవలను డిపోమేనేజర్ కొనియాడారు.

కనీస వేతనం చెల్లించండి



ఎంఈఓలకు వినతిపత్రాలు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు

లక్కవరపుకోట: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అందజే యాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ప్రతీ నెల 5వ తేదీ నాటికి గౌరవ వేతనం, బిల్లులు చెల్లించాలని కోరారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నా రు. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, యూనిఫాం అందజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓలు సీహెచ్. కూర్మారావు,ఎస్.శ్రీనివాసరావుకు వినతిపత్రాలు అందజేశారు. సీఐటీయూ నాయకులు గాడి అప్పారావు, తరిణి వెంకటరమణ పాల్గొన్నారు.